క్లుప్తంగా

వాసవీ, వనితా క్లబ్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు

రావికమతం: రావికమతం, మేడివాడ వాసవీ, వనితా క్లబ్‌ల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలిశెట్టి కృష్ణపరమాత్మ, కార్యదర్శిగా కారుమూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా శింగంశెట్టి నాగేశ్వరరావు, వాసవీ వనితా క్లబ్ రావికమతం అధ్యక్షురాలిగా బండారు స్వాతి, కార్యదర్శిగా వెచ్చా వెంకటలక్ష్మి, కోశాధికారిగా బండారు సునీత ఎన్నికయ్యారు. రావికమతంలో ఆయా సంఘాల ఎన్నికలు జరిగాయి.

శ్రమదానంతో కాలిబాట ఏర్పాటు



బైక్ రహదారి ఏర్పాటు చేసుకుంటున్న గిరిజనులు

రావికమతం: ఇటు రావికమతం, అటు మాడుగుల మండలాల శివారుకొండపై ఉన్న జీలుగులోవ, పసువుల బంద గ్రామాల గిరిజనులు తమ గ్రామాలకు 15 రోజులు కష్టపడి కాలిబాట సౌకర్యం కల్పించుకున్నారు. ఆయా గ్రామాల్లో 40 మంది జీవిస్తున్నారు. వారిలో ఎవ్వరికి ఆరోగ్యమూ బాగలేకపోయినా డోలీ మోతలు తప్పడం లేదు. దీంతో ఇరు గ్రామాల గిరిజనులు చిన్నపాటి రహదారి ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేయాలని పీటీజీ సంక్షేమ సంఘం సభ్యులు కొర్రా మహేష్, సాగన్న, బాలరాజు, సేదరి కామేష్, రాజిబాబు, కె.గోవిందరావు కోరుతున్నారు.

కనకమహాలక్ష్మి గుడి నిర్మాణానికి శంకుస్థాపన



భూమి పూజలో పాల్గొన్న అనురాధ

చీడికాడ: పెదగోగాడ గ్రామ దేవత కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ పనులకు సోమవారం ఉదయం గ్రామపెద్దలు శంకుస్థాపన చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ పూజల్లో కె.కోటపాడు జెడ్పీటీసీ ఈర్లె అనూరాధ పాల్గొని ఇటుక వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఆర్డీవో స్పందనకు 25 అర్జీలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 25 అర్జీలు వచ్చాయి. ఆర్డీవో హెచ్.వి.జయరాం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రధానంగా భూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. వీటిని సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఫిర్యాదుదారులకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్నాజీరావు, సీడీపీవో మేరీ సువార్త, అధికారులు పాల్గొన్నారు.

స్థలం మంజూరుకు సబ్ రిజిస్ట్రార్ వినతి

కె.కోటపాడు: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని సబ్ రిజిస్ట్రార్ బి.వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు సోమవారం ఆయన వినతిపత్రం అందించారు. అద్దె భవనంలో ఉంటున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి స్థలం కేటాయిస్తే భవన నిర్మాణానికి నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఆయన వెంట కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శంకర్ ఉన్నారు.

వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక స్వావలంబన



నాతవరం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్, మహిళలు



నాతవరం: డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

నాతవరం: ప్రజా సంకల్పయాత్రలో ప్రజలు కష్టాలను స్వయంగా తెలుసుకుని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. సోమవారం నాతవరంలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత నమూనా చెక్కు ఆయన అందజేశారు. ముందుగా సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలతోపాటు మున్సిపాలిటీలో 73 వేల మందికి ఆసరా లబ్ధి చేకూరుతుందన్నారు. గత టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు ఏ విధంగా దుర్వినియోగం చేశారో ప్రజలకు తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, జెడ్పీటీసీ కాపారపు అప్పల నర్స, ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ కనకారావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, గన్నవరం, పి.కె.గూడెం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు గొర్లె వరహాలబాబు, అచ్చేర్ల వరహాలబాబు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు, సర్పంచ్ గొలగాని రాణి, ఎంపీటీసీ చెక్కా ప్రభావతి, వెలుగు ఏపీఎం మర్రి లక్ష్మి, ఏఎంసీ డైరెక్టరు బండి గంగరాజు, సర్పంచ్ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జోరువానలో ఆసరా కార్యక్రమం

గొలుగొండ: జోరు వానలోనూ వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. గొలుగొండలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకే భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ డ్వాక్రా మహిళలు లెక్క చేయకుండా కార్యక్రమాన్ని ఆసాంతం వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ.120 కోట్లు మూడు విడతలుగా ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. మండలంలో 10,890 డ్వాక్రా మహిళలకు రూ.22 కోట్లు పంపిణీ చేశామన్నారు. మండలంలో బ్రిటీష్ కాలం నుంచి వెంటాడుతున్న ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు సమస్య పరిష్కారానికి సీఎం నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎస్సీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, వైస్ ఎంపీపీ బాబ్జి, సర్పంచ్, ఎంపీటీసీలు కోసిపల్లి అప్పారావు, చేపల చినపాప, ఏపీఎం మంగ, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, ఐసీడీఎస్ పీవో గౌరి పాల్గొన్నారు.

2న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

కె.కోటపాడు: మండలంలోని 1,401 డ్వాక్రా సంఘాల్లో 14,978 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.10.93 కోట్లు లబ్ధి కలిగిందని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. వచ్చే నెల 2న కె.కోటపాడులో మండల స్థాయి ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఏపీఎం వెంకటలక్ష్మి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, గొర్రుపోటు వెంకటరావు, వేచలపు దొరబాబు, ఏటుకూరి రాజేష్, బండారు ముత్యాలనాయుడు, ఆదిరెడ్డి సన్యాసినాయుడు, వర్రి రామునాయుడు, చీపురపల్లి అచ్చిబాబు, లెక్కల శంకరరావు పాల్గొన్నారు.

పారదర్శకంగా ‘ఉపాధి’ సామాజిక తనిఖీ



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ

కె.కోటపాడు: మండలంలో 32 పంచాయతీల్లో 2021–22 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోషల్ ఆడిట్ సిబ్బంది, సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో ఉపాధి నిధులతో చేసిన పనులపై ఆమోదాన్ని తెలపాలన్నారు. పింఛన్ల పరిశీలన సమయాల్లో ఇంకా అర్హుల వివరాలుంటే తెలపాలని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. రూ.15 కోట్ల లక్షా 58 వేలా 431 రూపాయలతో చేసిన పనులను తొమ్మిది బృందాలతో పర్యవేక్షణ చేయనున్నట్లు ఎంపీడీవో శచీదేవి తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో రెండు నుంచి మూడు రోజుల పాటు సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏపీవో వసంత్‌కుమార్ తెలిపారు. ఎస్ఆర్పీ ఎం.గోవింద్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గంట పాటు భారీ వర్షం

గొలుగొండ: మండలంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గొలుగొండ, చిన్నయ్యపాలెం, కొత్త జోగుంపేట, శ్రీరాంపురం, పప్పుశెట్టిపాలెంలో గంట పాటు కురిసిన వర్షంతో మెట్ట పంటలకు ఎంతో మేలు కలుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. దారగెడ్డలో ఓ మోస్తరు గెడ్డ నుంచి వర్షపు నీరు ప్రవహించి తాండవ జలాశయంలో చేరింది.

నేడు మాడుగులలో వైఎస్సార్ ఆసరా సభ

మాడుగుల: వైఎస్సార్ ఆసరా పథకానికి సంబంధించి మంగళవారం మాడుగులలో నిర్వహించే బహిరంగ సభకు మండలం నలుమూలల నుంచి డ్వాక్రా మహిళలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు, పాల సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు తరలి రావాలని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు కోరారు. ఘాట్‌రోడ్ జంక్షన్‌కు సమీపంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాట్లను డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, డీపీఎం శ్రీనివాస్ పరిశీలించారు. ఎంపీడీవో మీనాకుమారి, ఎంపీపీలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు శానాపతి కొండలరావు, శానాపతి గంగాధర్ పాల్గొన్నారు.

శ్రీరాముని కల్యాణ మహోత్సవాలకు పెళ్లిరాట



మంగళాపురంలో పెళ్లిరాట వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

బుచ్చెయ్యపేట: శ్రీరామనవమి కల్యాణ వేడుకలు సందర్భంగా పలు గ్రామాల్లో రామాలయాల వద్ద సోమవారం పెళ్లిరాట వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 30న శ్రీరామ నవమిని పురస్కరించుకుని అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. బుచ్చెయ్యపేట, వడ్డాది, సీతయ్యపేట, దిబ్బిడి, తురకలపూడి, విజయరామరాజుపేట, రాజాం, పెదపూడి, కొమళ్లపూడి, పీడీ పాలెం, మంగళాపురం, ఎల్.బి.పురం, గున్నెంపూడి, పెదమదీన తదితర గ్రామాల్లో రామాలయాలను ముస్తాబు చేస్తున్నారు. భారీ విద్యుద్దీపాలంకరణ, చలువ పందిర్లు, ఏర్పాట్లు చేశారు. అన్నసమారాధనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మండల పరిషత్ నూతన భవనం ప్రారంభం

- రెండో ఫ్లోర్ నిర్మించాలని ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఆదేశం



భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రావికమతం: మండల పరిషత్ నూతన భవన సముదాయాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సోమవారం ప్రారంభించారు. చూడ చక్కగా నిర్మించారని, త్వరితగతిన రెండో ఫ్లోర్ నిర్మించాలని, శిథిలమైన పాత భవనాలను తక్షణమే తొలగించాలని పీఆర్ డీఈ ప్రసాద్‌ను ఆదేశించారు. 2008లో నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఆయన మరణానంతరం వచ్చిన ప్రభుత్వాలు ఇన్నాళ్లూ పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ధర్మశ్రీ సూచనల మేరకు పలు రకాల వసతులతో కొత్తగా భవనం నిర్మించడంతో అధికారులు, పాలకవర్గ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. 15 ఏళ్ల కల నెరవేరిందన్నారు. ఎంపీడీవో వెంకన్నబాబు, ఎంపీపీ పైల రాజు, రోలుగుంట ఎంపీపీ శ్రీనివాసరావు, రావికమతం, బుచ్చెయ్యపేట జెడ్పీటీసీలు తలారి రమణమ్మ ఆదిమూర్తి, దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, పార్టీ రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల అధ్యక్షులు ముక్కా మహలక్ష్మినాయుడు, అచ్చెంనాయుడు, రావికమతం వైస్ ఎంపీపీలు దంట్ల వెంకటరమణ, మత్స భవానీప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వడ్డాది జంక్షన్‌లో ఆధునికీకరణ పనులతో అభివృద్ధి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బుచ్చెయ్యపేట: వడ్డాది నాలుగు రోడ్ల జంక్షన్‌లో ఆధునికీకరణ పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. సోమవారం సాయంత్రం వడ్డాదిలో మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరినాగేశ్వరరావు, పార్టీ వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, కోఆపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు మాట్లాడారు. 40 ఏళ్లుగా వడ్డాది నాల్గు రోడ్ల జంక్షన్‌లో మురుగునీరు, గోతుల సమస్యను ప్రభుత్వ విప్ ధర్మశ్రీ పరిష్కరించడం హర్షణీయమన్నారు. డివైడర్ ఏర్పాటు చేసి పది అడుగులకు ఒక మొక్క నాటి జంక్షన్‌ను హరిత వనంగా చేస్తామన్నారు. వడ్డాది బీఎన్ రోడ్డులో కొత్త వంతెనకు రూ. 25 కోట్లుతో ప్రతిపాదనలు పంపించామన్నారు. డైవర్షన్ రోడ్డు ఏర్పాటుకు రూ.1.10 కోట్లు, కేబీ రోడ్డుకు రూ.32 కోట్లు మంజూరు చేయించిన విప్ ధర్మశ్రీకి మండల ప్రజలు రుణపడి ఉంటారన్నారు. నీటి సంఘం అధ్యక్షుడు దాడి పెద గోవింద, ఎంపీటీసీ ఇంటి అప్పారావు, సర్పంచ్ భర్త కోరుకొండ సూరి అప్పారావు పాల్గొన్నారు.

బీఎన్ రోడ్డులో మరమ్మతులు పరిశీలన



మరమ్మతులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: బీఎన్‌రోడ్డులో చేపట్టిన మరమ్మతులను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వెంకన్నపాలెం నుంచి వయా చోడవరం వడ్డాది మీదుగా బీఎన్‌రోడ్డుకు మరమ్మతులు సోమవారం చేపట్టారు. చోడవరం పట్టణంలోను, గాంధీగ్రామం జంక్షన్ వద్ద వర్షాలకు పెద్ద గోతులు పడ్డాయి. వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాంతో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ చొరవతో ఆర్ అండ్‌బీ అధికారులు ఈ చర్యలకు ఉపక్రమించారు. వాటిని ఆయన పరిశీలించారు. మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

నల్లబాడ్జీలు ధరించి వైద్యుల నిరసన



నిరసన తెలుపుతున్న వైద్యులు

నర్సీపట్నం: వైద్య వృత్తికి విఘాతం కలిగించే ఆరోగ్య హక్కు బిల్లును రాజస్థాన్ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టరు లక్ష్మీకాంత్ డిమాండ్ చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా రాజస్థాన్ వైద్యులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నర్సీపట్నం శాఖ ఆధ్వర్యంలో వైద్యులు నల్లబాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీకాంత్, హనుతేజ మాట్లాడుతూ ఆరోగ్య హక్కు బిల్లు ఉపసంహరించుకునే వరకు దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీనియర్ వైద్యులు అధికారి గోపాలరావు, సూర్యనారాయణ, శ్రీదేవి, మారుతి కృష్ణ, యక్కల రామకృష్ణ, మనోజ్, విజయశాంతి, రాజు, అయ్యప్ప, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

ప్రజా వైద్యానికి ఊపిరి పోసిన సీఎం



వాహనాలను ప్రారంభిస్తున్న విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదలకు వైద్య సేవలు ఎంతగానో మెరుగుపడ్డాయని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలానికి ప్రభుత్వం మంజూరు చేసిన రెండు 104 మొబైల్ ఆస్పత్రి వాహనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎంపీపీ గాడి కాసు, పీహెచ్‌సీ వైద్యాధికారి దమయంతి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

- 104 వాహనాల ప్రారంభంలో ఎమ్మెల్యే గణేష్



తామరంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మాకవరపాలెం: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. మండలానికి నూతనంగా మంజూరైన రెండు 104 వాహనాలను తామరం గ్రామ సచివాలయం, బూరుగుపాలెం పీహెచ్‌సీ వద్ద సోమవారం ఆయన ప్రారంభించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు లక్ష్మి, రాజారావు, పార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, నాయకులు భద్రాచలం, చిటికెల రమణ, తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రశాంతి, వైద్యాధికారులు శ్రీవిద్య, సీతారామలక్ష్మి, చరిష్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డాదిలో డైవర్షన్ రోడ్డు పనులు పునఃప్రారంభం



బుచ్చెయ్యపేట: భీమునిపట్నం, నర్సీపట్నం (బీఎన్) రోడ్డులో వడ్డాది పెద్దేరు వంతెన వద్ద డైవర్షన్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దేరు నదిలో నీరు చేరడంతో ఈ పనులు నిలిచిపోయాయి. ఆర్నెల్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు బీఎన్ రోడ్డులో వడ్డాది వంతెన కుంగి కూలిపోయింది. దీని స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి ముందుగా డైవర్షన్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ రూ.1.10 కోట్లు మంజూరు చేయించారు. ఈ మొత్తంతో నదిలో సిమెంట్ కాంక్రీట్ ప్లాట్ ఫాం కట్టి 105 సిమెంట్ గొట్టా పైపులతో ఆర్‌అండ్‌బీ అధికారులు డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను జేఈ సాయి శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు.

పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆరా

చీడికాడ: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. సోమవారం ఆమె పెదగోగాడ పీహెచ్‌సీని సందర్శించారు. అక్కడ వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. నాడు –నేడుతో ఆస్పత్రి రూపురేఖలను మార్చారని, ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఆ లక్ష్యం నెరవేరే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. వైద్యులు అప్పలనాయుడు, చైతన్య పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



రావికమతం: పౌష్టికాహారంపై వివరిస్తున్న దృశ్యం



మాకవరపాలెం: సదస్సులో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

నాతవరం/గొలుగొండ: మహిళల్లో రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నాతవరం, గొలుగొండ అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటకాలు, పండ్ల స్టాళ్లను ఆయన పరిశీలించారు. **రావికమతం:** చినపాచిల క్లస్టర్ కేంద్రాల్లో లబ్ధిదారులకు సర్పంచ్ కోమటి రామలక్ష్మి, ఉప సర్పంచ్ శంకర్రావు అవగాహన కల్పించారు. కార్యకర్తలు బాలపెంటమ్మ, వెంకయ్యమ్మ, లక్ష్మి, భవాని, మహేశ్వరి పాల్గొన్నారు.

మాకవరపాలెం: శెట్టిపాలెం సచివాలయంలో ఆహార పదార్థాల స్టాళ్లను ఎంపీపీ రుత్తల సత్యనారాయణ పరిశీలించారు. ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వర్రి పాత్రుడు, నాయకుడు హరిబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి పాల్గొన్నారు.

కె.కోటపాడు: స్థానిక హైస్కూల్‌లో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ పీవో మంగతాయారు, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ మాట్లాడారు. సూపర్‌వైజర్ సుశీల, రామలక్ష్మి, కల్యాణి, ఆదిలక్ష్మి, కార్యకర్త డోకల కుమారి పాల్గొన్నారు.

చోడవరం రూరల్: చిరుధాన్యాల్లోనే అధిక పోషక విలువలు ఉంటాయని గవరవరం సెక్టార్ సూపర్‌వైజర్ డి.శ్రీదేవి తెలిపారు. లక్కవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శీరంరెడ్డి దేముడమ్మ, పార్టీ నాయకుడు ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

రైవాడపై గవిరెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సత్యం, మాజీ ఎంపీపీ భాస్కరరావు, బాబూరావు

దేవరాపల్లి: రైవాడ జలాశయం ఎగువ భాగంలో పవర్ ప్రాజెక్టు నిర్మాణంతో దానికి ముప్పు వాటిల్లుతుందని గవిరెడ్డి రామానాయుడు వాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు విమర్శించారు. సోమవారం వారు దేవరాపల్లిలో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యేగా, పార్టీ ఇన్‌చార్జిగా ఏనాడు జలాశయం అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. టీడీపీలో నెలకొన్న ఆధిపత్య పోరులో తన ఉనికి చాటుకునేందుకు ఇప్పుడు నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైవాడ జలాశయం నీరు రైతులకు అంకితం చేయాలని గతంలో ఉద్యమం చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుపై విమర్శలు చేస్తే ఖబడ్దార్ అంటూ ఘాటుగా హెచ్చరించారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, సర్పంచ్‌లు కర్రి సూరినాయుడు, చింతల సత్య వెంకటరమణ, రొంగలి వెంకటరావు, గంధం రామకృష్ణ, ఎంపీటీసీలు గౌరపల్లి భాస్కరరావు, పోతల వెంకటరావు, నాయకులు అవుగడ్డ కోటిపల్లినాయుడు, చల్లా నాయుడు, ఉగ్రాకుల అప్పారావు, మజ్జి రాజు, గొర్లె కొండలరావు, బండారు గోవింద పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ – కె.కోటపాడు

టెండర్ నోటీసు మరియు వేలం ప్రకటన (2023-24)

రేఖా.నెం.09/2023 తే.31.03.2023ది.

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం, కె.కోటపాడు గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం సామాన్య సప్లయి మరియు వారపు సంత వేలం పాటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ఆయా ఐటములు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించవలెను. సంతవేలం పాటకు ధరావత్తు 1,00,000/-కు ఎం.ఆర్.ఓ. వారిచే జారీచేయబడిన సాల్వెన్సీ ధృవపత్రంతో పాల్గొనగలరు.

షెడ్యూల్ :

వ. నెం.	టెండర్ వివరములు	ధరావత్తు రూ/-	టెండర్ల సమయం
1.	2023-2024 పంచాయితీ, ప్రజా ఆరోగ్య పారిశుద్ధ్యం చేయుటకు 10 మంది సిబ్బందిని సప్లయి చేయుటకు	2000/-	తేది. 31-03-2023 ఉదయం 11:00 గంటలకు
2.	మంచినీటి సరఫరా, పైపులైన్లు రిపేర్లు చేయుటకు 2(ఇద్దరు) సప్లయి చేయుటకు	1000/-	తేది. 31-03-2023 ఉదయం 11:00 గంటలకు
3.	వీధి విద్యుత్ దీపములు ఆన్-ఆఫ్ చేయుటకు, స్థంబంపై లైన్లు బిగించుటకు 2(ఇద్దరు) సప్లయి చేయుటకు	1000/-	తేది. 31-03-2023 ఉదయం 11:00 గంటలకు
4.	2023-2024 సం॥కు గ్రామ పంచాయితీలో, రోజువారి మార్కెట్ వారపు సంత ఆశీలు వసూలుకు వేలం పాట	10,000/- అదనపు ధరావత్తు 30,000/-	తేది. 31-03-2023 మధ్యాహ్నం 3:00 గంటలకు

సప్లయి తాలూకా పేమెంట్లు, గ్రామ పంచాయితీ నిధులు నిల్వమేరకు చెల్లించబడును.
షరతులు : ప్రకటన చూచిన తరువాత పూర్తి వివరములకు, పంచాయితీ కార్యాలయంలో సంప్రదించగలరు.

సం/- వి.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, కె.కోటపాడు